మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

## నల్లచెరువు ట్యాంకుబండ్‌ను సుందరంగా తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్,మార్చి20 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేలా నల్లచెరువు ట్యాంకు బండ్‌ని సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లాకలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని నల్లచెరువు ట్యాంక్ బండ్‌పై వనపర్తి మున్సిపాలిటీ ద్వారా నిర్మిస్తున్న ఓపెన్ జిమ్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ నల్లచెరువు ట్యాంక్ బండ్‌ని ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. నల్లచెరువు బండ్ కట్టకు ఇరువైపున అందమైన ఆర్చ్ నిర్మించాలని, భారీ వాహనాలు వెళ్లకుండా గేటు ఏర్పాటు చేయాలని సూచించారు. నిత్యం వాకింగ్ చేసుకునే వారికి అనుకూలంగా ఉండేందుకు చెట్లను నాటాలని సూచించారు. ఓపెన్ జిమ్ ప్రదేశంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు, అదేవిధంగా సాయంత్రం 5 గం.ల నుంచి 8 గంటల వరకు వ్యాయామం వాకింగ్ చేసుకునే వారికి అనుకూలంగా చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే వారం, పది రోజుల్లో ఈ పనులన్నీ పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. వసతి,గృహ భవనము సందర్శన రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వెనకవైపున ఉన్న వసతి గృహా పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు వసతి కల్పించేందుకు అనుగుణంగా అన్ని పనులు పూర్తయినాయా లేదా అని పరిశీలించారు. ఇంకా ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బి డి ఈ సీతారామస్వామి, తహసిల్దార్ రమేష్ రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

### భూత్పూర్ కేజీబీవీని సందర్శించిన

## జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి

**విద్యార్థినులతో ఆత్మీయ పలకరింపు,వారితోనే బస**

**భూత్పూర్,మార్చి 20,ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి బుధ వారం రాత్రి భూత్పూర్‌లోని బాలికల పాఠశాల కేజీబీవీని సందర్శించారు. శుక్రవారం నుంచి జరిగే టెన్త్ పరీక్షల కోసం కేజీబీవీ విద్యార్థినుల ప్రిపరేషన్‌ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కేజీబీవీలోని తరగతి గదులు,వంటశాలను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం కలెక్టర్ విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విజయేంద్రబోయి టెన్త్ పరీక్షలంటే భయమా..? భయపడుతున్నారా..? అంటూ సంభాషించారు. చదువంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు.విద్యార్థులకు పౌష్టికాహారం,నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ ప్రశాంతిని ఆదేశించారు.కలెక్టర్ వెంట భూత్పూర్ తహసీల్దార్ జయలక్ష్మి,ఎంపీడీఓ ప్రభాకర్,ఎంఈఓ ఉషారాణి,ఆర్ఐ వెంకటేష్‌తో పాటు కేజీబీవీ ఉపాధ్యాయురాళ్లు మమత,సరోజ ఉన్నారు.



విద్యార్థినులతో ముచ్చటిస్తున్న కలెక్టర్

## లే అవుట్ల అభివృద్ధిలో నిబంధనలు పాటించాలి

**గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల,మార్చి 20 ప్రభాతవార్త :** లే అవుట్ల అభివృద్ధి ప్రభుత్వ నిబంధనల మేరకు జరుగేలా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం వడ్డేపల్లి మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్లు 190, 289,298 ప్రాంతాల్లో లే అవుట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లే అవుట్ల అభివృద్ధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రణాళికకు అనుగుణంగా మౌలిక వసతులు సమకూర్చాలని సూచించారు. సర్వే నంబర్ 190లో ఫైనల్ లే అవుట్ తనిఖీ సందర్భంగా అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల వివరాలు అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్ లైన్లు, మ్యాన్‌హోల్స్‌ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి అవసరాల నిమిత్తం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని, ఓపెన్ స్పేస్‌లను పచ్చదనంతో అభివృద్ధి చేసి ప్రహరీ నిర్మించాలని సూచించారు. అనంతరం సర్వే నంబర్లు 289,298 ప్రాంతాల్లో లే అవుట్‌ను పరిశీలించిన కలెక్టర్, నీటి వనరులు, అప్రోచ్ రోడ్డు, విద్యుత్, డ్రెయినేజ్ కనెక్షన్లు సమగ్రంగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. లే అవుట్‌కు సంబంధించిన భూమిని అధికారికంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మంజూరు ప్రణాళికను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజయ్య, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస రావు, టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న, తహశీల్దార్లు వీరభద్రప్ప, ఎ.ఈ లు, తదితరులు పాల్గొన్నారు.



లే అవుట్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

## ఆనంద్ శర్మపై క్రమశిక్షణ చర్యలు

**రంగం సిద్ధం చేసిన ఎండోమెంట్ అధికారులు**

**అలంపూర్, మార్చి 20 ప్రభాతవార్త :** ప్రముఖ దేవస్థానం అలంపూర్ శ్రీ జోగుళాంబ,బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మపై దేవాదాయ శాఖ అధికారులు క్రమ శిక్షణ చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ మేరకు గురువారం దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ శ్రీనివాసరావు ఆలయ ఈవో పురేందర్ కుమార్‌కు అర్చకునిపై చర్యలు తీసుకోవాలని మెమో కాపీ జారీ చేసినట్లు తెలిసింది. అయితే గత కొన్ని నెలల క్రితం ఆనంద్ శర్మపై అవినీతి ఆరోపణలుపై సమగ్ర విచారణ జరపాలని హిందూ ధార్మిక సంఘాలు డిమాండ్ చేశారు.



Office of the Commissioner, Endowments Department, Telangana, Hyderabad.

Memo in RC.No.C1/15372/2024-3, Dated:15-03-2025

Sub: Endowments Department – Allegations against D. Anand Sharma, Upa-Pradhana Archaka, Sri Jogulamba Balabrahmeshwara Swamy Devasthanam, Alampur town and Mandal, Jogulamba Gadwal District – Disciplinary action initiated – Charges framed – Explanation received – Examined – Enquiry officer appointed – Enquiry report received – Communicated – Instructions – Issued.

Ref: Lr in RC No. A/3538/2024, Dated: 12-03-2025 from the Regional Joint Commissioner, Endowments Department, Hyderabad.

-o0o-

A copy of the reference cited along with it's enclosures is herewith sent to the Executive Officer, Sri Jogulamba Balabrahmeshwara Swamy Devasthanam, Alampur town and Mandal, Jogulamba Gadwal with a direction to finalise the disciplinary proceedings by imposing suitable punishment and duly following the procedure laid down in the rules issued vide G.O. Ms. No. 830, Revenue ( Endts-I) Department, dated: 18-08-1989 ready with Section 37 of the Endowments Act 30/1987 and other rules.

// By order of the Commissioner //

Sd/- E. Srinivas Rao, Additional Commissioner

//f.t.o//

Superintendent

To
1. The Regional Joint Commissioner, Endowments Department, Hyderabad
2. The Executive Officer, Sri Jogulamba Balabrahmeshwara Swamy Devasthanam, Alampur town and Mandal, Jogulamba Gadwal ( through Sl. NO.1)
3. Copy to the Additional Commissioner –II for kind information.
4. Copy to the Deputy Commissioner, Endowments Department, Hyderabad.
5. Copy to the Assistant Commissioner, Endowments Department, Mahaboobnagar.
6. Extra.

క్రమశిక్షణ చర్యలు మెమో కాపీ

### ఆనంద్‌శర్మపై అసెంబ్లీ స్పీకర్‌కు ఎమ్మెల్యే విజేయుడు ఫిర్యాదు

అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు గతంలో ఆనంద్ శర్మపై అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే తన ఫ్యామిలీతో కలిసి కర్నూల్ పట్టణంలో ఓ సినిమా హాల్లో సినిమా చూసేందుకు వెళ్లారు. అక్కడే ఉన్న ఆలయ అర్చకులు ఆనంద్ శర్మ ఎమ్మెల్యే ఫోటోలు తీయడంతో ఎమ్మెల్యేకు అర్చకుని మధ్య వాగ్వాదాం జరిగింది. ఇట్టి విషయంపై తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్న అర్చకులు ఆనంద్ శర్మపై చట్టంరమైన చర్యలు తీసుకోవాలని కర్నూల్ పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లోను, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కి ఎమ్మెల్యే ఎమ్మెల్యే విజేయుడు ఫిర్యాదు చేశారు. జోగుళాంబ ఆలయ అర్చకులుగా ఉన్న ఆనంద్ శర్మపై పలు ఆరోపణలు రావడంతో దేవాదాయ శాఖ అధికారులు ఈనెల 12న ఆలయానికి వచ్చి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో దేవాదాయ శాఖ అధికారులు విచారణ అనంతరం అతనిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ఆలయ ఈవో తెలిపారు.

### ఎండోమెంట్ యాక్ట్ ప్రకారమే చర్యలు

**ఆలయ ఈవో పురేందర్ కుమార్**

ఆలయఅర్చకులు ఆనంద్‌శర్మపై దేవాదాయశాఖ అధికారులు క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. అయితే ఎండో మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని తదుపరి పూర్తి నివేదికను దేవాదాయ శాఖ అధికారులకు అందజేస్తామని ఆలయ ఈవో తెలిపారు.

## 26 రోజులు.. ఐదు షిఫ్టులు..

**సవాలుగా మారినా నీటి ఊట, మట్టి తొలగింపు**

**ఎస్ఎల్‌బిసిలో నిరంతరంగా రెస్క్యూ ఆపరేషన్**



సొరంగంలో మట్టి ,నీటిని తొలగిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 20 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా దోమల పెంట వద్ద ఎస్ఎల్‌బీసీ ప్రమాదం జరిగి 25 రోజులు అవుతున్నది. ఇప్పటివరకు ఒక మృతదేహం లభించగా టన్నెల్లో చిక్కు కున్న మిగతా ఏడుగురి ఆచూకీ కోసం రెస్క్యూ ఆపరేషన్ నిరంతరంగా కొనసాగుతున్నది. టీబిఎం శకలాల తొలగింపు, నీటి ఊట రావడం, మట్టి తొలగింపు సవాలుగా మారింది. నిరంతరాయంగా కొనసా గుతున్న సహాయక చర్యలు, శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలపై ఉన్నతాధికారుల సమీక్ష, ఆర్మీ జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ అజయ్ మిశ్రా, డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజక వర్గంలోని, దోమలపెంట, ఎస్ఎ ల్‌బిసి ఇన్లేట్ 1 ఆఫీస్ వద్ద నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆర్మీ జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ అజయ్ మిశ్రా, డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘు నాథ్, ఆర్మీ ఉన్నతాధికారులు, సహాయక బృందాల ఉన్నతాధికారు లతో, టన్నెల్ లోపల ప్రమాద ప్రదేశంలో జరుగుతున్న సహాయక చర్యలపై, తిసుకోవాల్సి న భద్రత ప్రమాణాలను విశ్లేషించారు. ఎస్ఎ ల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. టన్నెల్ లోపల పరిస్థితులను అనుసరించి భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు వివరించారు. టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక పనులకు ఆటంకంగా ఉన్న ఊట నీటిని అధిక సామర్థం గల పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు తెలిపారు. జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారుల సూచ నలను పాటిస్తూ ప్రమాద ప్రదేశంలో –మిగతా4లో..



సొరంగంలో ని రాళ్లను తరలిస్తున్న దృశం

## గత పదేళ్లలో వ్యవస్థ మొత్తం ధ్వంసం

- మీకందరికీ న్యాయం చేసే బాధ్యత నాదే
- ప్రభుత్వ పథకాలాన్ని ప్రజలందరికీ చేరేలాగా చర్యలు
- గ్రామ కార్యదర్శి ఎంపిడిఓపై ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆగ్రహం

**వనపర్తి ప్రతినిధి, మార్చి 20 ప్రభాతవార్త:** గత పది సంవత్సరాలలో గ్రామాలను ధ్వంసం చేశారని ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు, ఇండ్లు కోల్పోయిన కొంకలపల్లి, బండరాయిపాకుల నిర్వాసితులకు తాను అండగా ఉండి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. రేవల్లి మండలంలోని బండరాయిపాకుల గ్రామంలో ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవం, హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం రేవల్లి మండలంలోని కొంకలపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాల పట్టా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కొంకలపల్లి ఆర్ అండ్ ఆర్ ఇల్లు నిర్మించుకున్న 331 లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేస్తున్నామని ఇంకా 23 పెండింగ్లో ఉన్నాయన్నారు. గతంలో ఆర్‌అండ్‌ఆర్ కమిటీలో బయట వ్యక్తులు ఉండేవారని వారిని మార్చి మీ ఇంటి సభ్యులనే కమిటీ మెంబర్లుగా ఉంచామని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో చేయలేని పనులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు కోటి లక్షల రూపాయలు స్థలమిచ్చిన ప్రజలకు వేశామని తెలిపారు. ఇవే కాకుండా నూతన గ్రామాలలో రోడ్లు, విద్యుత్ పనులు అన్ని ఒక్కొక్కటిగా చేస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రేవల్లి మండలానికి రోడ్ల నిర్మాణం కోసం 14 కోట్ల నిధులు మంజూరు చేశామని వీటితోపాటు రేవెల్లి, ఏదుల రోడ్డు తీగలపల్లి నాగపూర్ రోడ్డు,రేవెల్లి ఏదుల రోడ్డు, తీగలపల్లి నాగపూర్ రోడ్డు రూ.31 కోట్లు టెండర్లు కూడా వేసామని తెలిపారు. వచ్చే నెలలో రేవెల్లి మండలానికి తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం మొదలు పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిచే ప్రారంభిస్తామని తెలిపారు. గత పదేళ్లలో గ్రామీణ వ్యవస్థను వ్యవస్థను పాలకులు ధ్వంసం చేశారని ఒక్కొక్కటిగా ఇప్పుడు సరి చేస్తున్నామని మీకు న్యాయం చేసే బాధ్యత మీ బిడ్డ ఎమ్మెల్యేదే అని అన్నారు. ఇవే కాకుండా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ.500 సిలిండర్, అమ్మ ఆదర్శ పాఠశాలలను మహిళలకు 100 ఆర్టీసీ బస్సులు సోలార్ ప్లాంట్స్ వంటి వాటితో ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే రేపు మీ గ్రామానికే ఎంపీడీవో వస్తారని మీ సమస్యలను పరిష్కరిస్తారని ఏవైనా సమస్యలుంటే 20 రోజుల్లో పరిష్కరిస్తారని కొంకలపల్లి గ్రామస్తులకు తెలిపారు. ఎవరి మాటలు నమ్మవద్దని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మీ అందరి ఆశీర్వాదం మాకు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్ రెడ్డి, తహసిల్దార్ లక్ష్మిదేవి, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలారెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇండ్ల స్థలాల పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 20 ప్రభాతవార్త:** వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం జడ్చర్ల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ,ఎం. పి.అర్, ఏ.పి.ఓ లతో సమావేశం నిర్వహించి త్రాగు నీటి సమస్య, విద్యుత్, పంటల పరిస్థితిపై కలెక్టర్ సమీక్షించారు. జడ్చర్ల పట్టణం, మండలంలో ప్రస్తుతం త్రాగునీటి సమస్య లేదని తెలిపారు.త్రాగు నీటి ఎద్దడి నివారణకు ఇప్పటికే పలు చర్యలు చేపట్టినట్లు, మల్ బోయిన పల్లిలో అదనపు పంప్ సెట్ త్రాగు నీరు సరఫరాకు ఇబ్బంది లేకుండా వారం రోజుల్లో పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, పంటల పరిస్థితిపై సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో వరి సాగు విస్తీర్ణం, భూగర్భ జలాలు ఇంకి పంటలు ఎండిపోయిన వివరాలు వ్యవసాయ అధికారులను తెలుసుకున్నారు. మండలంలో చెరువులు, కుంటలు ఆక్రమణకు గురి కాకుండా రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు.మామిడి కుంటచెరువు, ఇతర చెరువులు ఎఫ్.టి ఎల్, బఫర్ జోన్ హద్దులు ఏర్పాటు చేసి ఆక్రమణ చేయకుండా చూడాలని అన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని, కాల్ సెంటర్ల నుంచి దరఖాస్తు దారులందరికి ఫోన్ చేసి ఫీజు చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. దరఖాస్తుదారులు ఈ నెల 31లోగా ఫీజు చెల్లించి 25 శాతం రాయితీ పొందే అవకాశం వినియోగించుకోవాలని, వారికి అవగాహన కలిగించాలని అన్నారు. అనంతరం పోచమ్మ గడ్డ తండాలో రైతు భిక్యా వరి పొలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. 3 ఎకరాల్లో వరి పైరు వేసుకున్న అతని పొలం భూగర్భ జలాలు ఇంకి పోవడంతో వరి పైరు ఎండి పోయింది. రైతులకు ఉన్న నీటిని పొదుపుగా వాడుకొని పంటలు ఎండిపోకుండా సలహాలు, సూచనలు అంద చేయాలని వ్యవసాయ అధికారులకు ఆమె సూచించారు. సమావేశంలో తహాశీల్దార్ నర్సింహా రావు, ఎం.పి.డి. ఓ విజయ్ కుమార్,ఎం.పి. ఓ సరిత,వ్యవసాయ శాఖ ఏ.డి.ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి గోపీనాథ్, మిషన్ భగీరథ, విద్యుత్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

### ప్రభుత్వ ఆస్పత్రులలో రోగులకు

## మెరుగైన సేవలు అందించాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నారాయణపేట టౌన్, మార్చి 20 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం ఉంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం దామరగిద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలెక్టర్ పరిశీలించారు. మందుల నిల్వ రిజిస్టర్, వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు సేవలు అందించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో నిల్వ ఉంచిన మందులను, వ్యాక్సిన్లను ఆమె పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అంది వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే కుటుంబ తగాదాల వల్ల చెవికి గాయమై చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన వివాహితతో కలెక్టర్ మాట్లాడారు. నిబంధనల ప్రకారం బాధితురాలికి తగిన న్యాయం, సాయం చేయాలని అక్కడే ఉన్న సఖీ కేంద్ర నిర్వాహకురాలు క్రాంతి రేఖకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా. సౌభాగ్యలక్ష్మి, తహసిల్దార్ జలీల్, ఎంపీడీవో సాయిలక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్‌లో బైపాస్ రోడ్డు నిర్మించండి

**కేంద్ర మంత్రిని కలిసిన ఎంపి డీకే అరుణ,ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి**



నితిన్ గడ్కరీకి వినతి పత్రం అందజేస్తున్న ఎంపీడీకే అరుణ, ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో మార్చి 20 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్‌ను నిర్మించాలనికేంద్ర రోడ్డు రవాణా రహదారులు శాఖ మంత్రివర్యులు నితిన్ గడ్కరీని ఢిల్లీలోని వారి కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్ ఆవశ్యకతను కేంద్రమంత్రికి ఎమ్మెల్యే వివరించారు. గతంలో మున్సిపాలిటీగా ఉన్న మహబూబ్‌నగర్ ఇప్పుడు మున్సిపల్ కార్పొరేషన్‌గా రూపాంతరం చెందిందని, అలాగే ఎన్నో నూతన విద్యాసంస్థలు, యూనివర్సిటీలు జిల్లా కేంద్రంలో ఏర్పాటు అవుతున్నాయని, మహబూబ్‌నగర్ పట్టణానికి కేవలం ప్రధాన రహదారి ఒక్కటే ఉండడం, పెద్దపెద్ద వాహనాలు సైతం పట్టణంలో నుంచే వెళ్ళడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన వివరించారు. మహబూబ్ నగర్ పట్టణ జనాభా కూడా అధికంగా ఉండడంతో సాధారణ వాహనాల రద్దీ అధికంగా అవుతుందని ఆయన కేంద్ర మంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయుటకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## లారీని ఢీ కొన్న కారు

**కారు డ్రైవర్ మృతి,మరో ముగ్గురికి గాయాలు**

**అలంపూరు, మార్చి 20 ప్రసభాతవార్త :** ముందు వెళ్తున్న లారీని డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో దాని వెనక వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ మృతి చెందగా, అందులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు గాయాలపాలయ్యారు. ఈ ఘటన గద్వాల జిల్లా ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తా సమీపంలో జాతీయ రహదారిపై రైల్వే బ్రిడ్జి వద్ద గురువారం అర్ధరాత్రి జరిగింది. ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి కడప వెళుతున్న కారు దాని ముందు వెళ్తున్న లారీని డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ ప్రవీణ్ ఛాతికి బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ప్రయాణిస్తున్న మిగతా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. కారు యజమాని అయిన లక్ష్మినారాయణ ప్రమాదానికి సంబంధించి మృతిని కుటుంబానికి సమాచారం ఇచ్చారు. మృతిని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పెట్రోల్ బంకులో నీళ్లు వచ్చాయని ఫిర్యాదు



బంక్‌లో పెట్రోల్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

– వివరాలు 3లో..

## పది పరీక్షలకు సర్వం సిద్ధం ..

**మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు , 470 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు**

**పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ మురళీకృష్ణ**

**చిన్నచింతకుంట, మార్చి 20 ప్రభాతవార్త :** నేటి నుంచి ప్రారంభం కానున్న పది పరీక్షల కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి మురళి కృష్ణ తెలిపారు. మండలంలో చిన్న చింతకుంట, వడ్డేమాన్ హై స్కూళ్లను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. చిన్నచింతకుంట పరీక్ష కేంద్రంలో సీసీ కుంట ఉంద్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా పాఠశాల, విక్టరీ కాన్సెప్ట్ స్కూల్, జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు చెందిన 260 మంది విద్యార్థులు, వడ్డేమాన్ పరీక్ష కేంద్రంలో వడ్డేమాన్, లాల్ కోట అప్పంపల్లి ముచ్చింతల బండర్‌పల్లి ఉన్నత పాఠశాలలతో పాటు గౌతమ్ మోడల్ స్కూల్‌లకు చెందిన 210 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష కొనసాగుతుందన్నారు. పరీక్ష కేంద్రానికి 30 నిమిషాల ముందే విద్యార్థులు రావాలని ఆయన తెలిపారు. సీసీ కుంట పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపర్డెంట్‌గా గంగయ్య, డిపార్ట్మెంటల్ అధికారిగా రమాదేవి, వడ్డేమాన్ పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌గా సాయన్న, డిపార్ట్మెంటల్ అధికారిగా శ్రీనివాసులుతో పాటు ఇన్విజిలేటర్లు నియమించినట్లు ఎంఈఓ తెలిపారు. పరీక్ష కేంద్రంలో మంచినీరు, ఫ్యాన్లు, విద్యుత్తు, టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు అని తెలిపారు. పది విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఎంఈఓ కోరారు.


పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

## ఉచిత కంటి అద్దాల పంపిణీ

**మక్తల్, మార్చి 20 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని గుడిగండ్లలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 35మందికి కంటి సమస్యలు గుర్తించి, మహబూబ్‌నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. వీరంతా గురువారం తిరిగి గుడిగండ్ల గ్రామానికి చేరుకున్న సందర్భంగా వారికి ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు, బ్రెడ్లు అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవికుమార్, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, భరత సింహారెడ్డి, సిపి తిరుపతయ్య, కురువ రమేష్, మేకల రాజు, కూసురు రాజు, నూరుద్దీన్, అసముద్దీన్, బోయ నరసింహ, రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రి సిబ్బంది సత్యం గౌడ్, ఖాజాద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలు భద్రపరిచిన

## స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశాలు**

**గద్వాల, మార్చి 20 ప్రభాతవార్త :** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని అధికారులకు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశాలు జారీ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఈవీఎం లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ గురువారం సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహశీల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.


స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ , పార్టీల నాయకులు

## పాలిసెట్ 2025కు దరఖాస్తు చేసుకోండి

**గద్వాల, మార్చి 20 ప్రభాతవార్త :** పాలిసెట్ 2025 కు ప్రభుత్వ, ప్రైవే టు పాలిటెక్నిక్ కళాశాల సీట్ల భర్తీకై దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గోనుపాడు ప్రిన్సిపాల్ టి.రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష రాయడానికి ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులనీ తెలిపారు. డిప్లమా ఇన్ ఇంజినీరింగ్ సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ మొదలగు కోర్సులు అగ్రికల్చర్, హార్టికల్చర్, ఎనిమల్ హస్బెండరి, ఫిషరీస్ కోర్సులు ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకునే వారు నేటి నుండి ఏప్రిల్ 19 వరకు దరఖాస్తు చేసుకోవచ్చుని, దరఖాస్తు రుసుము ఎస్సీ, ఎస్టీలకు రూ.250, ఇతరులకు రూ. 500 లు ఆలస్య రుసుము రూ.100 తో ఏప్రిల్ 21 వరకు, రూ.300 తో 23 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం మే 13న ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల మాదిరిగానే పాలిటెక్నిక్ సీట్లు అన్ని రాష్ట్ర విద్యార్థులకు కేటాయించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్సైట్ ను సందర్శించగలరని తెలిపారు.

## డాక్టర్స్‌ను సన్మానించిన శ్రీ సరస్వతి యాజమాన్యం

**గద్వాల, మార్చి 20 ప్రభాతవార్త :** శ్రీ సరస్వతి టాలెంట్ హై స్కూల్ లో చదువుకొని డాక్టర్స్ వృత్తిలో స్థిరడిన ఎనిమిది మంది డాక్టర్లని పాఠశాల యాజమాన్యం గురువారం ఘనంగా సన్మానించింది. పాఠశాలలో జరిగిన 35వ వార్షికోత్సవ సందర్భంగా ఈ పాఠశాలలో చదువుకొని డాక్టర్స్ గా స్థిరపడిన డాక్టర్ దినేష్ ఎండీ. రేడియేలజీ, డాక్టర్ మహేష్, ఎండీ.పీడీ యాట్రిక్, డాక్టర్ మోహనకృష్ణ ఎండీ జనరల్ మెడిసిన్, డాక్టర్ ప్రవల్లిక ఎండీ. అప్మాల జీ, డాక్టర్ త్రివేద్, ఎండీ. సర్జన్, డాక్టర్ ఫెరోజ్ ఎండీ. పీడీయాట్రిక్, డాక్టర్ ఉదయ్, ఎండీ.పీడీ యాట్రిక్, డాక్టర్ రామక్రిష్ణ ,ఎండి ఎస్ డెంటల్, లను పాఠశాల కరస్పాండంట్ మాకం. బీచుపల్లి సన్మానించారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకొని, జీవితంలో ఒక లక్ష్యాన్ని పెట్టుకొని అది సాధించే వరకు అవిశ్రాంతంగా కష్టపడి అనుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రంలో పాఠశాల డైరెక్టర్ మాకం అనురాధ, సత్యసాయి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మాకం వినీల బాలరాజ్, పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటయ్య గౌడ్, ఇంచార్జెస్ శేషాచారి, వెంకటకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**అమరచింత,మార్చి 20 ప్రభాతవార్త :**అమరచింత మున్సిపల్ కేంద్రంలోని డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం డిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టీబీ వ్యాధి గ్రస్తులకు 30 మందికి న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి ప్రతినెల టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయడం అభినందనీయమని డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సురేష్, విద్యాసాగర్, డాక్టర్ ఎస్సార్, డాక్టర్ నికిత, డాక్టర్ దీపిక, డాక్టర్ వసంత, డాక్టర్ రూప, సూపర్వైజర్ సురేందర్, సింగిల్ విండో డైరెక్టర్ చిన్న వెంకటరెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు వీరితోపాటు ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గద్వాల బార్ అసోసియేషన్ అధ్యక్షుల ఎన్నిక

**గద్వాల, మార్చి 20 ప్రభాతవార్త :** గద్వాల్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సాయంత్రం 4 గంటల వరకు విత్ డ్రా తరువాత పూర్తి జాబితాను ఎన్నికల అధికారి పూజారి శ్రీధర్ విడుదల చేశారు. గద్వాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా న్యాయవాది శామ్ సుందర్ రావు, ఉపాధ్యక్షుడుగా న్యాయవాది గుండయ్య, కార్యదర్శిగా న్యాయవాది కొండాపురం షఫీఉల్లా,సంయుక్త కార్యదర్శిగా న్యాయవాదికె.దామోదర్, కోశాధికారిగా న్యాయవాది, విశ్వనాథ్ గౌడ్, గ్రంథాలయ కార్యదర్శిగా న్యాయ వాదిమన్యం కొండా, క్రీడా కార్యదర్శిగా న్యాయ వాది రామకృష్ణ, కార్యనిర్వాహక సభ్యులుగా న్యాయవాదులు పి.మాధవి లత, డి.వెంకట్ రమణ రెడ్డి,పటేల్ శేషిరెడ్డి, మధుసూదన్ బాబులు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి,పూజారి శ్రీధర్ ప్రకటించారు. ఎన్నికల అధికారిగా న్యాయవాది పూజారి శ్రీధర్ వ్యవహరించారు.

## బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం

**మల్దకల్,మార్చి 20 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద చలివేంద్రాన్ని తహశీల్దార్ షాహిదా బేగం, ఎంపీడీఓ ఆంజనేయ రెడ్డి ప్రారంభించారు. ఎండలు తీవ్రత కావడంతో దూర ప్రాంతాల నుండి వచ్చి పోయే ప్రయాణికులకు ఇబ్బందిగా మారడంతో అధికారులు గుర్తించి చలివేంద్రంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి తిరుమలయ్య మండల ప్రజలు తదితరులు పాల్గొని గద్వాల జిల్లా డిపిఓ ఆదేశాల మేరకు చలివేంద్రాన్ని ప్రారంభించారు.



# వరి పంటను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

**వనపర్తి టౌన్, మార్చి 20 ప్రభాతవార్త:** జిల్లాలో ప్రస్తుతం సాగు అవుతున్న వరి పంటను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కొన్ని చోట్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్ల కింద వేసిన వరి పంటలు ఎండిపోయే ప్రమాదం నెలకొన్నదని మండల, క్లస్టర్ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలు ఎండిపోకుండా కాపాడుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ విద్యుత్ సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్యను పరిష్కరించి పంటను కాపాడుకునే ప్రయత్నం చేద్దామని సూచించారు. త్వరలో పంట కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని అందువల్ల వెంటనే దొడ్డు రకం, సన్న రకం ధాన్యాన్ని ఏ విధంగా గుర్తించాలి, కొనుగోలు కేంద్రాల నిర్వహణ ఏ విధంగా ఉండాలనే విషయాల పై వ్యవసాయ విస్తీర్ణాధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ విస్తీర్ణాధికారులు శిక్షణ పొందిన అనంతరం వారు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పామాయిల్ సాగు పట్ల రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలి సరైన సాగునీరు లేక బోర్ల కింద వరిపంట సాగు చేస్తున్న రైతులు ఇబ్బంది పడుతున్నారని అలాంటి వారు పామాయిల్ సాగు చేస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందని తెలియజేశారు. రైతులకు అవగాహన కల్పించి పామాయిల్ సాగుకు ప్రోత్సహించాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. పంట సాగు మొదలు నాలుగు సంవత్సరాల వరకు రైతులకు ప్రభుత్వం ద్వారా సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, అంతర పంట చేసుకునే అవకాశంతో పాటు పంటను కంపెనీ వారే కొనుగోలు చేస్తారని తెలిపారు. నాలుగు సంవత్సరాలు చూసుకుంటే 35 సంవత్సరాల పాటు లాభాలను ఆర్జించవచ్చని తెలిపారు. జిల్లాలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సైతం నిర్మాణంలో ఉందనే విషయాన్ని రైతులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. రైతులను ఇప్పటికే సాగు చేస్తున్న పామాయిల్ తోటలకు తీసుకువెళ్ళి చూపించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, ఏ.డిలు మహిత, చంద్రశేఖర్, దామోదర్, ఉద్యానవనం, వ్యవసాయ శాఖ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## బిసి రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీ ఆమోదం పట్ల ర్యాలీ

**గద్వాల,మార్చి 20 ప్రభాతవార్త :** బీసీ రిజర్వేషన్, ఎస్సి వర్గీకరణ పై రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి చేశారని జడ్పి మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్య అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బిసి రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ అధ్యక్షతన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహ వరకు విజయోత్సవ ర్యాలీగా చేరుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, క్యాబినెట్ మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్, బిసి సంఘం రాష్ట్ర నాయకులు మధుసూదన్ బాబు, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయాల్లో ఉద్యోగ అవకాశాలలో 42 రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ కల్పిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడం చరిత్రలో సాహసోపేత నిర్ణయమని సరిత హర్షం వ్యక్తం చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని, అలాగే ఎస్సీ వర్గీకరణ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేసి, ఆ సర్వే ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. పార్టీలను ఒప్పించి అసెంబ్లీలో బిల్లును పెట్టడంతో ఆమోదం పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపాటి వెంకటేష్, ఎల్లప్ప, డిటిడిసి నర్సింహులు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ యాదవ్, అచ్చన్న గౌడ్, కోటేష్, జమ్మిచేడు ఆనంద్, సురేష్, యువజన కాంగ్రెస్ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, జిల్లా జనరల్ సెక్రటరీ యేసు, డి.ఆర్.శ్రీధర్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, తిమ్మోజీ, టీఎన్ఆర్ జగదీష్, ఆనంద్ గౌడ్, చేపల చిన్న, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, ఎల్కూర్ తిమ్మప్ప, చింతరేవుల సురేష్, బెందల రాజేష్,నర్సింహులు, రాజేష్ కుమార్, కీఫాయిత్, జలీల్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ,తాలుకా,మండల, గ్రామాలమాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ఆయా స్థాయిల అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు హాజరయ్యారు.


సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

చేస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ సరిత, కేశవ్, శంకర్‌లు

## ఘనంగా తెలుగు సాహిత్య గోష్ఠి గూగుల్ మీట్

**గద్వాల, మార్చి 20 ప్రభాతవార్త :** పాలమూరు విశ్వవిద్యాలయం తెలుగు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నెల, నెల తెలుగు సాహిత్య గోష్ఠి మూడవ సమావేశం గూగుల్ మీట్ గురువారం జరిగింది. పీజీ సెంటర్, గద్వాల ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అంతర్జాలంలో తెలుగు భాషకు విస్తరిస్తున్న ఉపాధి అవకాశాలు అనే అంశంపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హుజూరాబాద్ తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి ప్రధాన వక్తగా ప్రసంగించారు. నేటి కాలం లో ఆంగ్ల మాధ్యమంలో చదువుకుంటేనే ఉపాధి అవకాశాలు ఉంటాయనే అపోహలు వద్దనీ, తెలుగు మాధ్యమంలో చదువుకుంటూ ఆంగ్ల భాష, కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నవారికి దేశ విదేశాల్లోని వివిధ రంగాలలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మీడియా రంగం, వెబ్ డిజైనింగ్, చట్ట సభలు, న్యాయ స్థానాలలో అనువాదకులుగా మెరుగైన అవకాశాలున్నాయని పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు మెరుగు పరుచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా పాలమూరు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షుడు డా. నెమ్మికంటి సంధ్యారాణి, సమన్వయ కర్తగా పీజీ సెంటర్, గద్వాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. శ్రీవైష్ణవ వేణుగోపాల్ వ్యవహరించారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జిఎంఆర్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం

**మూసాపేట్,మార్చి 20 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై శాసనసభ మండలిలో బిల్లును ఆమోదించి చట్టం వేసిన నేపథ్యంలో గురువారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్దలు,ఆయా గ్రామల అధ్యక్షులు సమావేశం ఏర్పాటుచేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు విద్య,ఉద్యోగరంగాలతో పాటు రాజకీయరంగాలలో (స్థానికసంస్థ)ల్లో 42శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి అలాగే ఎస్సీ వర్గీకరణపై శాసనసభ,మండలిలోబిల్లును ఆమోదించి చట్టం వచ్చినందుకు పెద్దలు రాహుల్‌గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్రం దళిత కుటుంబాలకు ఎప్పుడు రుణపడి ఉంటాయన్నారు. ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా రాజీవ్ యువ వికాసం ద్వారా నైపుణ్యం ఉండి ఉద్యోగం లభించని యువతకు ఈపథకం ద్వారా ప్రాధాన్యం కల్పించాలి అని ముఖ్యమంత్రి ఈ బడ్జెట్‌లో రూ.7,000వేల కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతాభావంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ సిజి గోవర్ధన్, నిరంజన్, గడ్డం మహేందర్, తిరుపతయ్య గౌడ్, నిజాలాపూర్ రామ చంద్రయ్య, చక్రాపూర్ లక్ష్మీనారాయణ, గురకొండ ఆంజనేయులు, పోల్కంపల్లి యాదయ్య,పాషాబాయ్,జానంపేట వెంకటేష్,బోయరవి, జానంపేట మాజీ సర్పంచ్ చెన్నమ్మ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.


ఎంపి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

## బడ్జెట్‌లో బిసిలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

**బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్**

**జడ్చర్ల,మార్చి 20 ప్రభాతవార్త:** జడ్చర్ల మండల కేంద్రంలోని బీసీ జాగృతిసేన కార్యాలయంలో బీసీ జాగృతి సేనరాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ మాట్లాడుతూ బుధవారం రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ రూ.3లక్షల4వేల965కోట్ల వార్షికబడ్జెట్‌లో 56 శాతంకు పైగా ఉన్నబీసీలకు కేవలం రూ.11405కోట్ల బడ్జెట్ కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం బీసీలను దగా చేసిందని ఆరోపించారు.బీసీ డిక్లరేషన్ హామీ మేరకు బీసీ ఉపప్రణాళిక ఏర్పాటుచేసి రూ.50వేలకోట్ల బడ్జెట్ కేటాయించి బీసీల సమగ్ర అభివృద్ధికి పాటు పడాలని,ప్రైవేట్ రంగంలో కూడా 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని లేని యెడల రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, జిల్లా నాయకులు కుర్వగడ్డ పల్లి గోపాల్, ఎమ్మార్పీఎస్ నాయకులు బీమ్ రాజు, మండల కార్యదర్శి సురబి రఘు, మండల సహాయ కార్యదర్శి చెన్నయ్య, చాపల శ్రీనివాస్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కృష్ణయాదవ్

## శ్రీ తిమ్మప్ప స్వామికి హారం వితరణ

**మల్దకల్, మార్చి 20 ప్రభాతవార్త :** ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి గద్వాల కు చెందిన బాణాల విజయసారథి దంపతులు 5 గ్రాముల బంగారు హారం బహూకరించారు. గురువారం శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమం లో ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావుకు అందజేయగా పూజలు నిర్వహించారు. ప్రతి పౌర్ణమికి జరిగే స్వామివారి కళ్యాణానికి కూడా హారం అలంకరించాలని భక్తులు కోరారు. అనంతరం బాణాల విజయసారథి దంపతులను స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకం అందజేసి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరరావు తదితరులు ఉన్నారు.

## భూత్పూర్‌లో సీఎం,మంత్రి భట్టి,ఎమ్మెల్యే జీఎంఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు


క్షీరాభిషేకం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**భూత్పూర్,మార్చి20, ప్రభాతవార్త:**అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదింపజేసిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలతో ఆమోదానికి ఇందుకు సహకరించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) చిత్రపటాలకు గురువారం కాంగ్రెస్ నాయకులు భూత్పూర్ చౌరస్తాలో క్షీరాభిషేకాలు నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిల నేతృత్వంలో కాంగ్రెస్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు,కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి మొల్గర నర్సింహులు,మండల కాంగ్రెస్ నాయకుడు,ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోరింగ్ నర్సింహులు,భూత్పూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డితో పాటు నాయకులు ఆగిరి రవి,మాసగౌడ్,గడ్డం ఎల్లప్ప,బాలవర్ధన్‌రెడ్డి,మొల్గర వెంకటేష్,రాంరెడ్డి,లక్ష్మీకాంత్‌రెడ్డి,టీవీ రెడ్డి,కిట్టు రెడ్డిలు,ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు రాము,మండి రామస్వామి, యాదయ్య,జగన్,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యా నిధి పథకంకు దరఖాస్తు చేసుకోండి

**గద్వాల, మార్చి 20 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా నందు 2024-25 విద్యా సంవత్సరంనకు గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం క్రింద ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం దర ఖాస్తు తేదీని మే 19 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్ కుల ముల అభివృద్ధి అధికారి డి.సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈపథకం ఎస్సీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుటకు ఆర్థిక సహాయం అందించుటకు, టోఫెల్/ జీఆర్ఈ/జీఎంఏటి/ఐ ఈఎల్‌టిఎస్ నందు ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, యూ. కె, యూ.ఎస్.ఏ, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ ,జపాన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్, సింగపూర్ దేశాలలో విశ్వవిద్యాలయాలలో చదు వుకునేందుకు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు వెబ్సైట్ ద్వారా మే 19 వ తేదీ వరకు సంబంధిత ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆమె ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## మామిళ్ళపల్లి ఆలయం హుండీ లెక్కింపు

**ఉప్పునుంతల, మార్చి 20 ప్రభాతవార్త:** మామిళ్ల పల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు చేపట్టారు. పాత హుండీ స్థానంలో కొత్త హుండీని ఏర్పాటు చేశారు. పాత హుండీ లెక్కింపు ఇటీవల నిర్వహించగా రూ.45 వేల 765లు ఆదాయం రాగా, కొత్త హుండీ లెక్కింపు నిర్వహించగా రూ.65 వేల 54ల ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, ఈఓ నరసింహులు తెలిపారు.హుండీ లెక్కింపులో వారితో పాటు డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరి, పాలక మండలి సభ్యులు చలమల గణేష్‌గౌడ్, ఎలుక స్వరూప సుదర్శన్ రెడ్డి, బుధగం శ్రీనివాస్ గౌడ్, కన్నోజు ప్రదీప్ ప్రసాద్, ఆలయ క్లర్క్ నాగరాజు, బాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ క్రీడలకు నలుగురు అక్కా చెల్లెళ్ళు ఎంపిక

**మక్తల్, మార్చి 20 ప్రభాతవార్త:** ఈనెల 21 నుండి 24 వరకు న్యూఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ మహిళల ఖోఖో పోటీలకు నలుగురు అక్క చెల్లెలు ఏకకాలంలో ఎంపికై చరిత్ర సృష్టించారు. మక్తల్ పట్టణానికి చెందిన విశ్రాంత పిఈటి బి.గోపాలం నలుగురు కూతుర్లు ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తూ క్రీడా రంగంలోనూ తమదైన శైలిలో రాణిస్తూ ప్రాంతానికి జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు తీసుకువస్తున్నారు. వీరిలో పెద్ద కూతురు బి. రూప కర్నూలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిడిగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థి దశలో అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని బహుమతులను, ప్రశంసా పత్రాలను అందుకున్నది. అలాగే జిల్లా ఉత్తమ పిఈటి అవార్డు అందుకున్నది. కర్ని పాఠశాల బాలబాలికలకు క్రీడలలో మెరుగైన శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు పంపినది. ప్రస్తుతము తెలంగాణ ఖోఖో జట్టు కెప్టెన్ గా వ్యవహరిస్తున్నది. రెండవ కూతురు బి. దీప ఎస్‌జిటి టీచర్‌గా ప్రాథమిక పాఠశాల జిపి మక్తల్‌లో విధులు నిర్వహిస్తున్నది. రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొని క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ మహిళల ఖో ఖో పోటీలకు ఎంపికైంది. విద్యార్థి దశలో అనేక రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలలో పాల్గొని వెండి పతకం, ప్రశంసా పత్రము పొందినది. జిల్లా ఉత్తమ టీచర్ అవార్డు అందుకున్నది. మూడవ కూతురు బి. శిల్ప వెటర్నరీ అసిస్టెంట్‌గా ఆత్మకూర్ లో విధులు నిర్వహిస్తున్నది. రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ మహిళ ఖోఖో క్రీడలలో పాల్గొని, క్రీడా మెలకువలను ప్రదర్శించి జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ మహిళా ఖ ఖో పోటీలకు ఎంపికైనది. నాల్గవ కూతురు బి. పుష్ప పీఈటిగా మహబూబ్ నగర్ పట్టణంలోని రాంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నది. ఈమె కూడా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొని, క్రీడా ప్రతిభను చాటి జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపికై, ఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటుంది. విద్యార్థి దశలో అనేక రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలలో పాల్గొని ప్రశంసా పత్రాలు అందుకున్నది. ఈ సందర్భంగా వీరి తండ్రి, విశ్రాంత పిఈటి బి.గోపాలం మాట్లాడుతూ.. ఒకేసారి తమ నలుగురు కూతుర్లు జాతీయ స్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, నేను వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ, నా నలుగురు కూతుర్లను కూడా క్రీడల వైపు మళ్లించి, ప్రోత్సహించి, అందరితో పాటు వారికి మెరుగైన శిక్షణ ఇవ్వడం మూలంగా వారు ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టారని, క్రీడలలో రాణిస్తూ మక్తల్ కీర్తి ప్రతిష్టను పెంచారని, మా కూతుర్లకు నాకు క్రీడలు అంటే ప్రాణమని, అందుకే నేను రిటైర్మెంట్ తర్వాత కూడా గత పది సంవత్సరాలుగా బాలబాలికలకు వివిధ క్రీడలలో మెరుగైన శిక్షణ ఇస్తూ, స్వంత ఖర్చులతో క్రీడా పరికరాలను, క్రీడా దుస్తులను అందజేస్తూ, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలకు, క్రీడా పాఠశాలలకు, క్రీడా అకాడమీలకు, సైనిక పాఠశాలలకు పంపుచున్నానని, క్రీడలు నాకు పూర్తి తృప్తిని ఇస్తున్నాయని ఆయన గర్వంగా చెప్పారు.


సివిల్ సర్వీసెస్ క్రీడలకు నలుగురు అక్కా చెల్లెళ్లు

## పెట్రోల్ బంకులో నీళ్లు వచ్చాయని ఫిర్యాదు



బంక్‌లో పెట్రోల్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

**వెల్దండ, మార్చి 20 ప్రభాత వార్త:** వెల్దండ మండల కేంద్రంలోని పవన్ పుత్ర ఫిల్లింగ్ స్టేషన్‌లో బుధవారం రాత్రి గుండాల గ్రామానికి చెందిన వినియోగదారుడు పర్వత్‌రెడ్డి తన ద్విచక్ర వాహనంలో రూ.200ల పెట్రోల్ పోసుకొని కొద్ది ముందుకు వెళ్లడంతో తన ద్విచక్ర వాహన మొరాయించడంతో మెకానిక్ వద్దకు గురువారం ఉదయం తన ద్విచక్ర వాహనం తీసుకెళ్లగా మెకానిక్ పరిశీలించి అందులోని పెట్రోలు బాటిళ్లలో నింపి చూడగా నీరు కలవడంతో వినియోగదారుడు పర్వత్‌రెడ్డి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేశారు. సంఘటనపై సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి సివిల్ సప్లై అధికారులకు విషయాన్ని వివరించగా సివిల్ సప్లై ఏఎస్ఓ హైదర్‌అలీ ఖాన్, సివిల్ సప్లై డీటీ. దీపికలు వచ్చి పెట్రోల్ బంక్ అసిస్టెంట్ అధికారి వీరా కుమార్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌లోని పెట్రోల్‌ను తీసి పరిశీలించాగ ఎటువంటి నీరు కనిపించలేదని బంకులోని పెట్రోలును ల్యాబ్‌కు పంపిస్తామన్నారు. బంకులోని పెట్రోల్ ఉన్న నిల్వాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎస్ఓ హైదర్ అలీ ఖాన్, మాట్లాడుతూ ల్యాబ్ కు పంపించిన తర్వాత రిపోర్టులు వచ్చిన ఆధారంగా వివరాలు తెలియజేస్తామని అన్నారు.

## కళలు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయి : సిఐ

**పెబ్బేరు, మార్చి 20 ప్రభాతవార్త:** కళలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయనీ కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాంబాబు, వనపర్తి ప్రజా వైద్యశాల డెరైక్టర్ డా.యల్. మురళీధర్ అన్నారు. బుధవారం రాత్రి పెబ్బేరు మండలం యాపర్ల జడ్పీ హై స్కూల్ లో జరిగిన 25వ వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు కళలపై ఆసక్తిని పెంచాలని కళలు వారిలో ఏకాగ్రతను పెంచే ఆలోచనా శక్తిని పెంచుతాయని అన్నారు. అలాగే బాల్యం నుంచే పిల్లల్లో సంస్కారాన్ని నేర్పాలని తద్వారా వారు తమ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దబడుతారని సూచించారు. పాఠశాల మౌలిక వసతుల కల్పన కోసం గ్రామస్తులు అందించిన చేయూతను అతిథులు కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం, దుస్తులు, నోట్ బక్ లు ఉచితంగా అందిస్తోందని పాఠశాలలను బలోపేత చేసుకోవడంలో ప్రతి ఒక్కరూ సహరించాలని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల పాదపూజ, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ నాటి కార్యక్రమంలో పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, డిసిఈబి సెక్రటరీ యస్.చంద్ర శేఖర్, ఎసిజిఈ గణేష్ కుమార్, ఎంఈఓ లు జయరాములు, మద్దిలేటి, శ్రీనివాస్ గౌడ్, ఆర్‌డిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వరప్రసాద్ రావు, సూర శేఖర్, మహిపాల్ రెడ్డి, నరసింహ గౌడ్, ఈశ్వర్ రెడ్డి, మైనోద్దిన్ గ్రామస్తులు నరేందర్ రెడ్డి, స్వరాజ్యం బాబు, విక్రమ్ గౌడ్, ఆనంద్, బిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ ముసుగులో ఘరానా మోసం?

◆ ఇంకా ఎవరైన బాధితులు ఉన్న ఫిర్యాదు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం: ఎస్సై హరిప్రసాద్ రెడ్డి



మాట్లాడుతున్న పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి

**పెబ్బేరు, మార్చి20 ప్రభాతవార్త:** అక్రమాలకు పాల్పడుతూ అమాయకుల నుంచి లక్షల రూపాయల దోచుకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి గోనేల ఎల్లయ్య, విలేకరిగా పనిచేస్తున్న బొడ్డుపల్లి రాజు అను వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. పెబ్బేరు పట్టణంలోని సర్వేనెంబర్ 369లో తమకు సంబంధం లేని పలు ప్లాట్లపై తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి పలువురికి విక్రయించి మోసం చేసిన వ్యక్తులపై గద్వాల జిల్లా ప్రాంతానికి చెందిన ఆర్యవైశ్య కులానికి చెందిన కళ్యాణ్ కుమార్ తండ్రినాగిశెట్టి ఫిర్యాదు చేయడంతో పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు విచారణ జరిపినట్లు తెలిపారు.ముఖ్యంగా భూములు, ప్లాట్లు కొనుగోలు చేసే ముందు సంబంధిత పత్రాలు సక్రమంగా వున్నది లేనిది క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించుకోవాలని సూచించారు.ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారులు/భూమి యాజమానులు ప్లాట్ల అభివృద్ధి పేరుతో ఫైనాన్సర్ల నుండి డబ్బు తీసుకొని ఫైనాన్సర్లకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అదే ప్లాట్లను మరొకరికి జీపీఏ చేసి డబ్బులు తీసుకుని రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. పెబ్బేరు పట్టణంలోని,ఇతర గ్రామాల్లో ఎవరైనా బాధితులు ఉన్న ఫిర్యాదు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## ఐజ గురుకుల పాఠశాలను సందర్శించిన ఇటిక్యాల గురుకుల విద్యార్థులు

**ఇటిక్యాల, మార్చి 20 ప్రభాతవార్త:** పి.ఎం. ట్విన్నింగ్ ఆఫ్ స్కూలులో భాగంగా గురువారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గలఐజ గురుకుల పాఠశాలను ఇటిక్యాల గురుకుల పాఠశాలకు చెందిన 5,6వ తరగతికి చెందిన 70 మంది విద్యార్థులు సందర్శించారు. సందర్శనలో గురుకుల పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు అలాగే మన పాఠశాల పక్కన ఉన్న పాఠశాలల్లో ఉన్న సారూప్యత వంటి అంశాలను విద్యార్థులు చూసి గ్రహించినట్లు ప్రిన్సిపల్ ఏపూరి సురేష్ తెలిపారు. అలాగే పక్క పాఠశాలలోని ప్రిన్సిపల్ గది, తరగతి గదులు, భోజనశాల, డార్మెట్రీ, ప్లే గ్రౌండ్ వంటి వాటిని విద్యార్థులు తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐజ గురుకుల పాఠశాల జిల్లా డిసిఓ రామాంజనేయులు, ఇటిక్యాల ప్రిన్సిపల్ ఏపూరి సురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి

**గద్వాల, మార్చి 20 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఒంటేల పేట మజీద్ నందు పవిత్ర రంజాన్ మాసంఇఫ్తార్ విందు వేడుకలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఖర్జూరం పండు ను తినిపించి ఉపవాసాన్ని విరమింప చేశారు. అనంతరం ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలిసి భోజనము చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో కఠినంగా ఉపవాస దీక్షలను చేసి ఆ అల్లాను ప్రార్థించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ఇంత వేసవిలో కూడా ఈ పవిత్ర మాసంలో ఆచరించే కఠోర ఉపవాసం,దైవ ప్రార్థనలు,సాధారణ జీవన సాధనకు, జీవిత పరమార్థాన్ని గ్రహించేందుకు, వ్యక్తి గత క్రమశిక్షణ పెంపొందించేందుకు సహాయపడతాయని అన్నారు. నెల రోజుల పాటు కొనసాగే పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరుల ఆకాంక్షలు దేవుని దీవెనలతో సాకారం కావాలని ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరూ ఉపవాస దీక్షను నిర్వహిస్తూ అల్లా ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాని ప్రార్థించారు. రంజాన్ మాసంలో అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్లు మురళి, దౌలు పూడూరు కృష్ణ, శ్రీను,నరహరిగౌడ్, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, మాజీ కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ మోమిన్,నాయకులు వంట భాస్కర్, సుదర్శన్, రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, ముబిన్, షాషా,రెహమాన్, గువ్వల గోపాల్, కొత్త గణేష్, అన్వర్, వీరేష్, శంకర్ పరుశురాముడు, కిరణ్ మోహన్ యాదవ్,మొయినుద్దీన్,షాషా, నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**లింగాల, మార్చి 20 ప్రభాతవార్త:** అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి వ్యక్తి మృతి చెందిన సంఘటన లింగాల మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.ఎస్సై నాగరాజు తెలిపిన కథనం మేరకు చెన్నంపల్లి గ్రామానికి చెందిన ఒర్సు లింగస్వామి (35) అనే వ్యక్తి బుధవారం రాత్రి తనఇంట్లో నిద్రిస్తూ ఉన్నాడు. గురువారం ఉదయం ఇంకా లేకపోవడంతో తన సోదరులు తలుపులు తెరిచి చూడగా అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారంఅందించారు. మృతుని భార్య గతంలోనే మృతి చెందింది. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుని సోదరుడు బాలస్వామి ఫిర్యాదు మేరకు అచ్చంపేట సిఐ రవీందర్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఇసుక ఉంచాలి

◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్


ఇసుక రీచ్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల, మార్చి 20 ప్రభాతవార్త:** జిల్లాలో ఇసుక సౌలభ్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం రాజోలీ మండలం తుమ్మిళ గ్రామంలో గుర్తించబడిన ఇసుక డీసిల్టేషన్ ప్రదేశాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అక్కడి భౌగోళిక పరిస్థితులను స్వయంగా గమనించి, ఇసుక తవ్వకాల ప్రక్రియ, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలు,పర్యావరణ పరిరక్షణ అంశాలపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక తవ్వకాలు పూర్తి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సరఫరా వ్యవస్థను మెరుగు పర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు, నిర్మాణ రంగా నికి, ప్రభుత్వ ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను సమర్థవంతంగా అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇసుక డీసిల్టేషన్ ప్రదేశాన్ని సందర్శించారు. ఇక్కడ ఇప్పటికే ఇసుక నిల్వ ఉన్నట్లు గమనించి, దాని సరఫరాను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల, రెవెన్యూ, మైనింగ్ శాఖలు సమన్వయంతో పని చేసి, ఇసుక తవ్వకం, నిల్వ, సరఫరాను సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ తుమ్మిల ఎత్తిపోతుల పథకాన్ని సందర్శించి, ప్రాజెక్టు పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి నిల్వాలు, ఇన్‌డెంట్ చేసిన నీటి సరఫరా, సాగు అవసరాలు,తాగునీటి వినియోగం, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. నీటి సరఫరా వ్యవస్థనుసమర్థంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ.డి మైనింగ్ అధికారి రమణ, ఇరిగేషన్‌ఈ.ఈ శ్రీనివాస్,తహశీల్దార్ రామ్‌మోహన్, ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నిర్ణీత సమయంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి


పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, మార్చి 20 ప్రభాతవార్త:** పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఉదయం 8:30 గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలియజేశారు. మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గురువారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగిత రానా అన్ని జిల్లాల కలెక్టర్లతో పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లుతో కలిసి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఉదయం 8:30 గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలనికలెక్టర్ సూచించారు. పరీక్షకు వచ్చే విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ వెంట తెచ్చుకోవాలని, స్మార్ట్ వాచెస్ మొబైల్ ఫోన్స్ వంటివి తీసుకురావద్దని సూచించారు. అదేవిధంగా,పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సహా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మొత్తం 6,853 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు, ఇందుకోసం మొత్తం 36 పరీక్ష కేంద్రాలనుఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, సి సెక్షన్ సూపరెంట్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల మొండి బకాయిలు రూ. 47 లక్షలు

◆ మహిళా సమాఖ్య సభ్యులలో చైతన్యం కల్పించి నెలాఖరు నాటికి బకాయిలు చెల్లించేలా చూడాలి: హైదరాబాద్ సెంట్రల్ బ్యాంక్ అధికారులు


మహిళా సభ్యులు తీసుకున్న రుణాల మొండి బకాయిలపై ఏపిఎం, సీసీలతో మాట్లాడుతున్న సెంట్రల్ బ్యాంక్ అధికారులు

**ఇటిక్యాల, మార్చి 20 ప్రభాతవార్త:** మహిళా సంఘాలకు జీవనోపాధి కోసం వారి ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు బ్యాంకులు మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రాగా 2007 నుండి 2020 దాకా తీసుకున్న రుణాలు మొండి బకాయిలుగా మిగిలిపోయాయని ఇటిక్యాల సెంట్రల్ బ్యాంక్ నుండి దాదాపు రూ. 47 లక్షల రూపాయలు మహిళ సమాఖ్య సంఘాల ద్వారా బకాయిలు రావాల్సి ఉందని మార్చి నెలాఖరు నాటికి ఉన్న అప్పుల్లో వన్‌టైం సెటిల్మెంట్ కింద 30% చెల్లిస్తే బకాయిలను మాఫీ చేసుకోవచ్చని హైదరాబాద్ సెంట్రల్ బ్యాంక్ అధికారి భాషా నాయక్. ఇటికాల మేనేజర్ షఫీ ఉల్లా ఏపిఎం, సీసీలు వివోఏ లను ఆదేశించారు. గురువారం మండల మహిళా సమాఖ్య భవనంలో 2007 నుండి 2020 వరకు మహిళా సంఘ సభ్యులు తీసుకున్న రుణాలు చెల్లించకుండా బకాయిలు ఉండిపోవడంతో బ్యాంక్ అధికారులు ఏపిఎం కురుమన్న. సి.సి వివోఏల తో సమావేశమై వారితో మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంకుల్లో మహిళా సంఘ సభ్యులు తీసుకున్న రుణాలు దాదాపు రూ.47 లక్షలు మొండి బకాయిలుగా మిగిలిపోయాయని అందుకు మార్చి నెలాఖరు నాటికి ఉన్న అప్పులో 30% చెల్లించి బకాయిలు పూర్తిగా మాఫీ చేసుకోవచ్చుని ఆ విధంగా మహిళా సమాఖ్య సభ్యులకు చైతన్యం కల్పించి బకాయిలు పూర్తి చేసేలా చూడాలన్నారు. రూ.47 లక్షలకు 30% 16 లక్షల 50 వేల రూపాయలు చెల్లిస్తే ఇటిక్యాల సెంట్రల్ బ్యాంక్‌లో పూర్తిగా మహిళలు తీసుకున్న రుణాలు అప్పు లేకుండా ఉంటుందని వివరించారు. సోమవారం నుండి బ్యాంకు ద్వారా మహిళా సంఘ సభ్యులు తీసుకున్న రుణాలు ఉన్న గ్రామాలకు వెళ్లి మహిళా సమాఖ్య సభ్యులను ఒప్పించి మొండి బకాయిలను పూర్తిచేసేలా ప్రణాళిక పెట్టుకుని పెండింగ్ బకాయిలను పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలనిబ్యాంక్ అధికారులు ఏపిఎం సీసీ వివోఏలకు సూచించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలు తీసుకున్న రుణాల ఇబ్బందులపై బ్యాంక్ అధికారులు సీ.సీలు వివోఏలు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ అధికారి సుస్మిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లతో ఇసుక తరలింపు


నెంబర్ ప్లేట్ లేకుండా వెళ్తున్న ఇసుక ట్రాక్టరు

**ఉప్పునుంతల, మార్చి 20 ప్రభాతవార్త:** ప్రభుత్వ పనుల కోసమని అనుమతులు తీసుకొని ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు నెంబర్ ప్లేట్ లేకుండా ఇష్టానుసారంగా నడుపుతుండడం పట్ల పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. నెంబర్ ప్లేట్లు, ఆర్సి,లైసెన్సు లేకుండా డ్రైవింగ్ చేస్తున్నారని, వారి పట్ల పోలీసులు తీవ్రమైన చర్యలు తీసుకుంటే సరిపోతుందని, నెంబర్ ప్లేట్ లేని ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా వెళ్తూ ప్రమాదానికి దాపురించే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ముఖ్యంగా నియోజకవర్గంలో ఎన్ని సీసీ రోడ్లు, ఎన్ని దేవాల యాలు నిర్మిస్తున్నారు. ఉన్నతాశాఖ అధికారులు వివరాలు వెల్లడించాలని మండల ప్రజలు కోరుతున్నారు.దుందుభి వాగునులూటి చేస్తున్నారు. ముఖ్యంగా ఉప్పునుంతలపోలీసులు పక్కద్బందీగా ఇసుక ట్రాక్టర్లను పరిశీలిస్తే ఆర్‌సిలు, లైసెన్స్,నెంబర్ ప్లేట్ లేని ఇసుక ట్రాక్టర్లు బయట పడనున్నాయి. కలెక్టర్, బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ దోమల పెంట సంఘటనలో వారు అక్కడఉండడంతో స్థానిక అధికారులుఇష్టా నుసారంగా వ్యవహరిస్తున్నారు.ఇప్పటికైనా పోలీస్ అధికారులు ఇసుక ట్రాక్టర్లు పరిశీలించి నెంబర్ ప్లేట్లు, ఆర్సి లైసెన్సు లేకుండా డ్రైవింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

**నవాబుపేట, మార్చి 20 ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిపోయిందని, గ్రామాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని సిసి రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల పరిధిలోని ఇప్పటూరు గ్రామంలో 24.5 లక్షల ఎన్ఆర్జీఎస్ నిధులతో సిసి రోడ్డు ప్రారంభం చేశారు. గ్రామ ఆమ్లెట్ అయిన చౌటపల్లికి రూ.35 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మండల అధికారులు ఎంపీడీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సీసీరోడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాధవులు సురేష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఇప్పుడు గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి సహకారంతో గ్రామాలలో అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు బిటి రోడ్లు తన ప్రోద్బలంతో మంజూరు చేస్తున్నారని అభివృద్ధి పథంలో గ్రామాలను ముందుకు తీసుకెళ్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను దైవంగా భావించాలి

జిల్లా న్యాయ సేవ అధికారసంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి.రజని



సదస్సులో మాట్లాడుతున్న డిఎల్ఎస్ఏ సెక్రటరీ వి.రజని

**వనపర్తి క్రైమ్, మార్చి 20 ప్రభాతవార్త :** వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను దైవంగా భావించి వారికి వృద్ధాప్య వయసులో సేవ చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు. గురువారం వనపర్తి పట్టణ కేంద్రంలో సీనియర్ సిటిజన్ ఫోరంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల కనీస అవసరాలను తీర్చకపోయిన వారికి గృహంలో స్థానం కల్పించకపోయినా సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2007 ప్రకారం రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్‌కు తమ పిల్లలనుండి నెలకు సరిపడ డబ్బులు ఇప్పించాలని మెయింటెనెన్స్ కంప్లైంట్ ఇవ్వవచ్చు అని తెలియజేశారు. అత్యధికంగా పదివేల రూపాయల వరకు మెయింటెనెన్స్ అమౌంట్ కోరవచ్చని తెలిపారు. అదేవిధంగా పిల్లలు లేని వారి ఆస్తి తదనంతరం ఎవరికి చెందుతుందో వారి ద్వారా కూడా మెయింటెనెన్స్ కోరవచ్చుని దత్తత తీసుకున్న పిల్లల నుండి కూడా మెయింటెనెన్స్ కోరవచ్చని తెలియజేశారు ఎవరైనా తల్లిదండ్రులను నిరాశ్రయులను చేస్తే 14567 టోల్ ఫ్రీ నెంబర్‌కుకాల్ చేసికంప్లైంట్ చేయాలనిసూచించారు.అదే విధంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పనితీరు గురించి ఏ విధంగా సంస్థ సమావేశాలుఏర్పాటు చేసి ప్రజలకు,విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు. న్యాయ సలహాల కొరకు 15100టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ అసిస్టెంట్ కౌన్సిల్ ఎం రఘు,జిల్లా సీనియర్ సిటిజన్‌ఫోరంఅధ్యక్షులు శ్రీనివాస్ మండల సీనియర్‌సిటిజన్ ఫోరం అధ్యక్షుడు నాగేంద్రంగౌడ్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలి

◆ నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

**నారాయణపేట టౌన్, మార్చి 20 ప్రభాతవార్త :** వేసవి కాలాన్ని దృష్టి ఉంచుకొని గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను సమీక్షించి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి మండలం, గ్రామాల్లో తాగు నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పర్ణికరెడ్డి అన్నారు. నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు అలర్ట్‌గా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో బాటు తదితరులు ఉన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

**నారాయణపేట టౌన్, మార్చి 20 ప్రభాతవార్త:** నిర్దేశించిన లక్ష్యాన్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం దామరగిద్ద మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ కార్యక్రమాల అమలు తీరుపై సంబంధిత అధికారులు, ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు లింకేజీలో వంద శాతం టార్గెట్‌ను నాలుగు రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. మిగతా మండలాలలో వంద శాతం టార్గెట్ పూర్తయినా దామరగిద్ద మండలంలో ఇంకా94 శాతమే ఉండటంతో కలెక్టర్ ఏపీఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యూ ఎంటర్ ప్రైజెస్, అకౌంట్స్ నిర్వహణ ఎంత వరకు వచ్చిందని ఆమె అడిగి తెలుసు కున్నారు. మండలంలో ఉపాధి హామీ పనులు ఎలా కొనసా గుతున్నాయనిఅడిగారు.కొన్ని గ్రామాలలో ఉపాధి పనులకు కేవలం పదిమంది మాత్రమే వస్తున్నారని, కూలీలను మొబిలైజ్‌ఎందుకుచేయడంలేదనికలెక్టర్ ప్రశ్నించారు.ఎంపీడీవో మండలంలో ఏం చేస్తున్నారని నిలదీశారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. సమావేశానికి టెక్నికల్ అసిస్టెంట్ హాజరు కాకపోవడంతోషోకాజ్ నోటీసుఇవ్వాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈకార్యక్రమంలోఎంపీడీవోసాయిలక్ష్మి,తహసిల్దార్ జలీల్, అదనపు డిఆర్డిఓ అంజయ్య, డిపిఎం జయన్న, ఏపీఎం,సెర్ప్ సిబ్బంది ఉన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుంది

● నారాయణపేట జిల్లా ఎస్పీ గౌతమ్

**నారాయణపేట టౌన్, మార్చి 20 ప్రభాతవార్త:** క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దారుఢ్యం పెరుగుతుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా పోలీసులు విరామ సమయంలో క్రీడలు ఆడటానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ క్రికెట్ నెట్ ప్రాక్టీస్ కోర్ట్, వాలీబాల్ కోర్టులను ప్రారంభించి సరదాగా క్రికెట్ వాలీబాల్ ఆడి పోలీసు క్రీడాకారులను ఉల్లాసపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని,పోలీసులు నిత్యం విధి నిర్వహణలో నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తుంటారని ఎంతో మానసిక ఒత్తిడికి గురవుతుంటారనివాటినుండి తట్టుకునేందుకు విరామ సమయంలో క్రీడలు ఆడాలని ఎస్పీ తెలిపారు. క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హుల్ హక్, ఆర్ఐ నరసింహ ఎస్సైలు శివశంకర్, నరేష్, రమేష్, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు తదితరులు ఉన్నారు.

## మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం

**అలంపూర్, మార్చి 20 ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమం తర్వాత పోరాట ఫలితంగానే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు ఏకగ్రీవం ఆమోదం లభించిందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అడ్డాకుల ఎలీసా అన్నారు. గురువారం అలంపూర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజు, జయన్న రాగన్న, భాస్కర్, మహేంద్ర,రవి,అయ్యన్న, నాగమద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

**ధన్వాడ, మార్చి 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కేజీవీబి హైస్కూల్లో రెజ్లింగ్ హాలు శంకుస్థాపన కార్యక్రమంలో చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో రూ.11.50 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న రెజ్లింగ్ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలకురూ.470 కోట్లు కేటాయించారన్నారు. విద్యార్థులు రెజ్లింగ్లో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సింధుజ, ఎంపీడీవో సాయిప్రకాష్‌కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాద సంఘటనను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి

**బిజినేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:** పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాంపౌండ్ వాల్‌లో ఉన్న అంబులెన్స్ ప్రమాదవశాత్తు కాలిపోయిన సంఘటనను జిల్లా వైద్యాధికారి డా. స్వరాజ్యలక్ష్మి పరిశీలించారు. బుధవారం సాయంత్రం ఆసుపత్రి వెనకాల ఖాళీ స్థలంలో ఉన్న ఆలనా పాలన అంబులెన్స్ వాహనం నిప్పంటుకున్న సంఘటనపై వివరాలు సేకరించారు. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది మంటల్ని ఆర్పే ప్రయత్నం చేశారని సిబ్బంది డిఎంహెచ్ఓకు తెలిపారు. అప్పటికే వాహనం పూర్తిగా దగ్ధం కావడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి మంటల్ని సకాలంలో ఆర్పినట్లు వివరించారు. ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఘటన ప్రమాద భరితంగా జరిగిందా ఎవరైనా ఉద్దేశపూర్వకంగా నిప్పు పెట్టారని అనుమానం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా ఉన్న వైద్యశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యశాఖ అధికారి డా. స్వరాజ్యలక్ష్మి హెచ్చరించారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**ఇటిక్యాల, మార్చి20 ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ అమలు, అలాగే బీసీలకు ఉద్యోగ రాజకీయాలలో 42 రిజర్వేషన్లు అమలు చేస్తూ అసెంబ్లీ తీర్మానం చేయడంతో ఏఐసిసి కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం ఎర్రవల్లి చౌరస్తాలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయాల్లో ఉద్యోగ అవకాశాలలో42 రిజర్వేషన్లు, అలాగే ఎస్సీలకు ఎబిసిడి వర్గీకరణ కల్పిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడం చారిత్రాత్మక నిర్ణయమని అలాగే గత సార్వత్రిక ఎన్నికల్లో కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అలాగే ఎస్సీ వర్గీకరణ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంతోఈ నిర్ణయంతో దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో బిల్లు ఆమోదం పొందేలా బిజెపి ఎంపీలు ముందుకు వచ్చి బీసీలపై ఉన్నచిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.బీసీలకు, ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రులకు అలంపూర్ నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,అలంపూర్ తాలూకా యువజన కాంగ్రెస్ తాలూకా మాజీ అధ్యక్షులు ఎర్రవల్లిమాజీ సర్పంచ్ జోగులరవి, పెద్ద లక్ష్మన్న, మధునాయుడు,మద్దిలేటి,హుస్సేన్,నాగరాజు,ఈదన్న, ఆదాము, సుందర్, వెంకటేష్, నరసింహయాదవ్, యువరాజు, వెంకటన్న, ప్రభుదాసు, కిరణ్, సీతారాముడు, నరేందర్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉప్పునుంతల మైల్ స్టోన్ స్కూల్‌లో విద్యార్థినీ అభినందిస్తున్న దృశ్యం

## సోలార్ సైకిల్‌ను ఆవిష్కరించిన బాల మేధావి

**ఉప్పునుంతల, మార్చి 20 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల మైల్ స్టోన్ స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న పాపిశెట్టి సుప్రీత్ గురువారం సౌరశక్తితో నడిచే సైకిల్‌ను ఆవిష్కరించి అందరినీ అబ్బురపరిచాడు. ఈ ప్రాజెక్టు తయారీలో రాణి ఇందిరాదేవి అల్యూమిని వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ప్రొఫెసర్ కటికనేని సాయి ప్రసాద్‌రావు అందించిన సహకారంతో సౌర శక్తితో నడిచే సైకిల్ తయారు చేసినట్లు సుప్రీత్ తెలిపాడు. ఉప్పునుంతల గ్రామానికి చెంది న పాపిశెట్టి మధుసూదన్, కల్పనల కుమారుడు చిన్నతనం నుంచే ప్రతిభ గల విద్యార్థిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. తనకున్న తెలివితేటలతో సోలార్ సైకిల్ ద్వారా ప్రయాణం ఎలా చేయాలో కనుగొని ప్రదర్శించాడు. విద్యార్థి సృజనాత్మకతను గుర్తించి సోలార్ సైకిల్ తయారీకి సహకారం అందించినట్లు సొసైటీ సభ్యుడు బండి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల మైల్‌స్టోన్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థిని శాలువాతో సన్మానించారు. నగదు ప్రోత్సాహకంగా వెయ్యి రూపాయల నగదు బహుమతిని అందజేశారు. సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, యువత సృజనాత్మకతను ప్రోత్సహించ డంలో ఇలాంటి ప్రోత్సాహకాలు ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిరట్వాన్ పల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరోజు చంద్రమౌళి, పాఠశాల ప్రిన్సిపల్ ఉన్ని కృష్ణన్, విద్యార్థి తండ్రి పాపిశెట్టి మధు, పాతుకుల నిరంజన్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు



పరీక్షల అనంతరం విద్యార్థులు

**కల్వకుర్తి, మార్చి20 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో7 కేంద్రాల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా గురువారం ముగిశాయి అనిఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్ బి.రాంరెడ్డి తెలిపారు. గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 1172 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1129 మంది విద్యార్థులు హాజరయ్యారని 43 మంది విద్యార్థులు గైర్హాజరనైట్లు తెలిపారు. ఇంటర్ మొదటి,ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి అని విద్యార్థులు వేసవి కాలంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి సిద్ధంగా ఉండాలని ఎగ్జామ్స్ చీఫ్‌సూపరింటెండెంట్ బి.రాంరెడ్డి తెలిపారు. పరీక్షలు ప్రశాంతం గా ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతుసందడి చేస్తూ ఇండ్లకువెళ్ళారు. అధ్యాపకులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వేసవి సెలవులను ఉన్నత విద్యకు ఉపయోగించి కోవాలని సూచించారు.

## నేటి నుండి పదో తరగతి పరీక్షలు

● పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**మల్దకల్, మార్చి 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు నేటి నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగుతాయని చీఫ్ సూపరింటెంట్ భాస్కర్ పాపన్న తెలిపారు. మండల కేంద్రములోని మూడు పరీక్ష కేంద్రా లలో ప్రైమరీ స్కూల్ మల్దకల్ నందు 130 మంది, మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 180 మంది, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ 169 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రైమరీ స్కూల్ మల్దకల్‌కుచీఫ్ సూపరింటెండెంట్‌గా నరసింహారెడ్డి జీహెచ్‌ఎం, డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌గా వెంకటేశ్వర్లు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలచీఫ్ సూపరింటెండెంట్‌గా భాస్కర్ పాపన్న,డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌గాసుదర్శన్‌రెడ్డి,గవర్నమెంట్ జూనియర్‌కాలేజ్‌నకు చీఫ్ సూపరింటెం డెంట్‌గాసోమశేఖర్‌రెడ్డి,డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌గా రేణుక విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం9గంటలనుండి మధ్యాహ్నం12:30వరకు పరీక్షజరుగుతుందని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ముందుగానే చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

**బిజినేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:** మండలంలో పదవ తరగతి పరీక్షలకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి పల్లెర్ల రఘునందన్ తెలిపారు. మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలకు గాను 34మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు వివరించారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలకు 732 మంది విద్యార్థులు హాజరవనున్నట్లు ఎంఈఓ తెలిపారు. పరీక్షా కేంద్రాలవద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ వివరించారు. పదవ తరగతి పరీక్ష కొనసాగే సమయంలో కేంద్రాల వద్ద144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పదోతరగతి పరీక్ష కొనసాగే సమ యాల్లో జిరాక్స్ సెంటర్లుఇంటర్నెట్ సెంటర్లుమూసి ఉంచాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు వైద్య సహాయం అందించే విధంగా ఏర్పాట్లు చేశారు.

### పది పరీక్షలకు సర్వం సిద్ధం: నాగర్‌కర్నూల్ డీఈఓ ఏ.రమేష్ కుమార్

**కల్వకుర్తి, మార్చి 20ప్రభాతవార్త:** నేటి నుంచి ప్రారంభంకానున్న 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధమైందని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో పరీక్ష కేంద్రాలను గురువారం ఆయన అకస్మికంగా పరిశీలించి 21వ శుక్రవారం నుంచి 10 పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణ, కేంద్రాల్లో వసతుల కల్పన తదితర అంశాలను నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ.రమేష్ కుమార్ కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నిర్మల విద్యాలయంలో ఏర్పాట్లను డీఈఓ రమేష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ... నేటినుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలో పది పరీక్షల కోసం 60 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా కేంద్రాల్లో 10,553 మంది రెగ్యులర్ విద్యార్థులతో పాటుగా 45 మంది విద్యార్థులు ప్రైవేట్‌గా పరీక్షలకు హాజరుకానున్నారు. ఇప్పటికే జిల్లాకు వచ్చిన పరీక్ష పత్రాలను 18 పోలీస్‌స్టేషన్లలో భద్రపరిచారు. పరీక్ష నిర్వహణ కోసం 650 మంది సిబ్బందిని కేటాయించామని,4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దించామని, శుక్రవారం నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహించే పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు ఉంటాయని చెప్పారు. ఎక్కడైనా ప్రశ్నాపత్రం ముందే బయటకు వస్తే వెంటనే గుర్తించడానికి ఇంటర్ తరహాలో ఏర్పాటు చేశారు. అదే విధంగా ఇంటర్, ఓపెన్ స్కూల్ సొసైటీ తరహాలో 24 పేజీల ఆన్సర్ బుక్ లెట్ ఇస్తారు. సైన్స్‌ను ఈ సారి రెండు వేర్వేరు రోజుల్లో (భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం) నిర్వహిస్తున్నారు. ఈ రెండు పరీక్షలతో పాటు ఒకేషనల్ పరీక్షలకు 12 పేజీల బుక్ లెట్ ఇస్తారు. ఈసారి అదనపు షీట్లు కేటాయించడం లేదన్నారు. విద్యార్థులు నేరుగా హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు హాల్ టికెట్లను ఆయా పాఠశాలలకు ఇప్పటికే పంపించాం. విద్యార్థులు వైబ్ సైట్ నుంచి కూడాడౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైతే పరిష్కరించేందుకు హైదరాబాద్ లోని పరీక్షల విభాగం కార్యాలయంలో 24 గంటలు పనిచేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ లకు అనుమతి లేదు. అభ్యర్థులు హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్, పెన్, పెన్సిల్, స్కేలులకు మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. పరీక్ష సమయంలో విద్యార్థులపై ఒత్తిడి లేకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని డీఈఓ రమేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. డీఈఓ కల్వకుర్తి వెంట మండల విద్యాధికారి శంకర్ నాయక్, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

## సమయం దొరికినప్పుడల్లా వ్యాయామం చేయాలి

**ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వాకింగ్,రన్నింగ్,యోగ చేయాలి**
**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న జిల్లా ఎస్పీ దంపతులు**



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి, జిల్లా కలెక్టర్
వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎస్పీ

**వనపర్తి క్రైమ్, మార్చి 20 ప్రభాతవార్త:** సమయం దొరికినప్పుడల్లా వ్యాయామం క్రమం తప్పకుండా చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ మలక్ పేట్ హైదరాబాద్ జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్, ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే, తూడి మేగా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు అపర్ణతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో జిల్లా ఎస్పీ రావులగిరిధర్ సతీమణి అపర్ణ వైద్య పరీక్షలు చేయించుకున్నారు వైద్య శిబిరంలో ఉన్నత అధికారి నుండి హోంగార్డ్స్ వరకు ఈసీజీ, బిపి, షుగర్ పరీక్ష, పల్స్ రేట్, 2డి ఎకో, కంటి, ఎక్సరే,252 రకాల రక్తపరీక్షలు వివిధ రకాలవైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడం కోసం పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉండి శ్రమిస్తారని, వారికి ఆరోగ్యం కూడా ఎంతో ప్రధానమని చెప్పారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది నిత్యం వ్యాయామం చేస్తూఎలాంటి రోగాలు దరిచేర కుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. వనపర్తి జీజీహెచ్‌కు, ఎంసిహెచ్‌కు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరుకు 30పడకల ఆసుపత్రి, వనపర్తిలో 500 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులది కీలక పాత్ర అని, కాబట్టి పోలీసులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ తరపున ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా మధుమేహం, టీబీ వంటి కార్యక్రమాలతో ప్రజలందరికీ పరీక్షలు చేసి వాటిపై ముందస్తుగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధి నిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నోరకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగాఉంటుందని, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం,యోగ వంటివి మన దిన చర్యలో భాగం చేసుకోవాలని ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా బారినపడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని మనం తీసుకునే అన్ని రకాల ఆహార పదార్థాలలో కల్తీ ఉంటుందని జాగ్రత్తగా తీసుకోవాలనిసూచించారు. అదేవిధంగా డిఎస్పి భవనానికి కూడా సహకారం అందించారని తెలిపారు. జిల్లాలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి కూడా కలెక్టర్, ఎమ్మెల్యే సహకరిస్తున్నారని చెప్పారు. అందరం కలిసికట్టుగా పని చేస్తే ఏదైనా సాధించగలమని ఎస్పీపేర్కొన్నారు. జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, గైనిక్,కార్డియాలాజి, నివిగి,డెర్మటాలజీ, ఆప్తమాలజీ పీడియాట్రిషన్, డెంటల్‌లో అనుభవజ్ఞులైన డాక్టర్లచే పోలీసు అధికారులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు బీపీ,షుగర్, ఈసీజీ, 2డీఈకో,రక్త పరీక్షలు, వైద్యపరీక్షలు వైద్య సేవలు అందించిన డాక్టర్లకు, ముఖ్యంగా వైద్య శిబిరాన్ని నిర్వహించడంలో ఉదారత చూపినయశోద ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ డాక్టర్లను ఎస్పీ శాలువతో సన్మానించారు. పోలీసు అధికారులు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు కలిసి మొత్తం 750 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యం సంక్షేమం పట్ల ఎస్పీ తీసుకుంటున్న శ్రద్ధ విశేషమైనదని, ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు పోలీసు అధికారులు సిబ్బంది ఎస్పీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ,వీరారెడ్డి, వనపర్తి ఇంచార్జ అదనపు ఎస్పీ ఉమా మహేశ్వరరావు,తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు అపర్ణ, వనపర్తి డిఎస్పీ,వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి, శ్రీనివాసులు, వనపర్తి సిఐ, కృష్ణ, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ,శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు, డాక్టర్ పిజె, బాబు, డాక్టర్ ఇంద్రనీల్, యశోద హాస్పిటల్ మలక్ పేట్, అసిస్టెంట్ మేనేజర్, శివకుమార్, వైద్యులు వైద్యసిబ్బంది వనపర్తి జిల్లా వైద్య సిబ్బంది, జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది, హోంగార్డు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సైన్స్ సదస్సుకు విద్యార్థి ఎంపిక కావడం పేట జిల్లాకు గర్వకారణం

◆ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
◆ ఎంపికైన విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్



విద్యార్థి శివారెడ్డిని సన్మానించిన కలెక్టర్

**నారాయణపేట టౌన్, మార్చి 20 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం నుండి జపాన్ సుకురా అంతర్జాతీయ సదస్సులో విద్యార్థుల మేధాశక్తిని ప్రదర్శించేందుకు వారి ప్రతిభను వెలికి తీసి 11 వ జాతీయస్థాయి మానాక్ ఇన్స్పైర్ అవార్డు పోటీల్లో ముగ్గురు విద్యార్థులు ఎంపికైతే, అందులో నారాయణపేట జిల్లా దామరగిద్ద సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి శివారెడ్డి ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ జూన్ 15 నుండి జూన్ 21, 2025 వరకు జపాన్ ప్రభుత్వం సైన్స్ ఉన్నత పాఠశాల ప్రోగ్రాం ఆవిష్కరణకు రూపం పోస్తూ సైన్స్ శక్తిని చాటి చెప్పున్న మేధాశక్తి కలిగిన విద్యార్థులకు అవకాశం కల్పించింది. భారత దేశం నుండి 54 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. ఇందులో కొబ్బరి పీచుతో చేసిన కుండీలతో ప్లాస్టిక్ కుండీల వాడకాన్ని నిరోధించి పర్యావరణాన్ని కాలుష్య రహితం చేసే ప్రాజెక్టు తయారు చేసిన విద్యార్థి అంతర్జాతీయ స్థాయి సైన్స్ సదస్సులో పాల్గొనడానికి జపాన్ వెళ్ళడం నారాయణపేట జిల్లా పేరును కిరీటంలో వజ్రంలా మెరిసేలా చేసినందుకు విద్యార్థి ఏ.శివారెడ్డి గైడ్ టీచర్ జరీనా ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసులును జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరులా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డా. గోవిందరాజు సైన్స్ అధికారి భానుప్రకాష్‌తో బాటు తదితరులు ఉన్నారు.

## తడబాటు పడకుండా పరీక్షలు రాయండి

◆ పదిలో 100శాతం ఉత్తీర్ణతకు కృషి
◆ ధన్వాడ ఎంఈఓ గాయత్రి



మాట్లాడుతున్న ధన్వాడ ఎంఈఓ గాయత్రి

SSC EXAM

**ధన్వాడ, మార్చి 20 ప్రభాత వార్త:** పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు మొదటిగా ప్రశ్నపత్రం మంచిగా చదవాలని కన్ఫ్యూజింగ్ కాకుండా ప్రశ్నలు చదివి జవాబు తెలిసిన వాటికి ముందుగా తనకు వచ్చే ప్రశ్నలకు జవాబులు రాయాలని ప్రశ్నలకు జవాబు రాని వాటికి ఆలోచన చేసిగుర్తు చేసుకుని రాయాలని ఎంఈఓ గాయత్రి అన్నారు. గురువారం ఆమె ప్రభాత వార్తకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు రాత్రి సమయంలో తొందరగా నిద్రపోవాలని ఉదయం పరీక్ష కేంద్రాలకు వచ్చేటప్పుడు ఖచ్చితంగా హాల్ టికెట్ మర్చిపోకుండా మీ ఎగ్జామ్‌కు సంబంధించిన వస్తువులు ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులు,పెన్సిల్లు, తీసుకొని టిఫిన్ చేసుకొని రావాలని సూచించారు. ఈ రోజు పేపర్ ఈరోజుకే ప్రిపేర్ అయి ఉండాలన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు ఆందోళనకు గురికాకుండా టైంవేస్ట్ చేయకుండా పరీక్షలు రాయాలని సూచిం చారు. ఈనెల 21 నుంచి ఏప్రిల్ 2వ తేది వరకు పదవ తరగతి విద్యార్థులకు పాఠశాలలో మధ్యాహ్నం 2గం.ల నుంచి సాయంత్రం 4:30 నిమిషాల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుంద న్నారు. పదో తరగతి పరీక్షలు నిర్వహించే కేంద్రాల పాఠశాలలకు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయం త్రం ఐదు గంటల వరకు పాఠశాలలు జరుగుతాయన్నారు.

**ప్రభాతవార్త :** పరీక్షలు రాసే విద్యార్థులు మొత్తం ఎంతమంది?

**ఎంఈఓ:**640మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. వీటిలో 390 మంది బాలురు,250 మంది బాలికలు విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు.

**ప్రభాతవార్త :** పరీక్షల నిర్వహణకు అధికారుల నియామకం జరుగుతుందా?

**ఎంఈఓ :** ఒక పరీక్ష సెంటర్‌కు ఒక్కరు సీహెచ్‌ఎఓ ఉంటారని 100 మంది విద్యార్థులకు 5 మంది యూనిస్ లెటర్ ఉంటారన్నారు.

**ప్రభాతవార్త :** పరీక్షల టైం టేబుల్ ఏమిటి?

ఎంఈఓ : మార్చి 21న పదో తరగతి పరీక్షలు ప్రారంభం ఏప్రిల్ 2వ తేదీ వరకు పరీక్షలు కొనసాగుతాయన్నారు. ప్రతిరోజు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు కొనసాగుతాయన్నారు.

**ప్రభాతవార్త :** గతం కంటే ఈసారి మెరుగైన ఫలితాలు వస్తాయని భావిస్తున్నారా?

**ఎంఈఓ :** కచ్చితంగా 100 శాతం తరగతి ఉత్తీర్ణత శాతం వస్తుందని ఆశ భావం వ్యక్తంచేశారు. పదో తరగతివిద్యార్థులకు ప్రైవేట్ తరగతులను ఉపాధ్యాయులు నిర్వహించి విద్యాబోధనలు చేశారన్నారు.

**ప్రభాతవార్త :** హాల్ టికెట్ పై సంతకం లేకుండా పరీక్షలు రాయవచ్చా?

**ఎంఈఓ :** విద్యార్థులు హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో తీసుకునే అవకాశం ఉందన్నారు. కానీ మేం ప్రతి హాల్‌టికెట్ మీదసంతకాలు చేసి ఇచ్చామని అన్నారు.

**ప్రభాతవార్త:** పరీక్ష కేంద్రాలు ఎన్ని ఏర్పాటు చేశారు?

**ఎంఈఓ :** మండల వ్యాప్తంగా మూడు పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. ఒకటి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధన్వాడ, రెండు మోడల్ హై స్కూల్ ధన్వాడ, మూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండాపూర్ ఈ మూడు సెంటర్లను ఎగ్జామ్ సెంటర్లుగా ఏర్పాటు చేయడం జరిగింది

**ప్రభాతవార్త:** పరీక్షల కేంద్రాల దగ్గర ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

**ఎంఈఓ:** పదో తరగతి పరీక్షల కేంద్రాల దగ్గర తాగునీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. వైద్య కోసం వైద్య సెంటర్ ఏర్పాటు చేయడం అలాగే గట్టిగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## ఓటరు జాబితా అప్డేట్ ఉండాలి

■ మహబూబ్‌గర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌గర్ బ్యూరో,మార్చి20 ప్రభాతవార్త:** ఓటర్ జాబితా ఎప్పటికప్పుడు తాజాగా ఉండేలా చేర్పులు మార్పులకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్లైన్లో రోజువారి ఓటర్ నమోదు అవుతున్న ఫాం 6,7,8 ల పరిష్కారం, డూప్లికేట్ ఓటర్లు తొలగింపు, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం తదితర అంశములపై కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు అదేవిధంగా అభ్యంతరాలు, చిరునామా మార్పుబదిలీలు చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం నిరంతరం కలిపించిందన్నారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎపిక్ కార్డ్‌తో ఆధార్ కార్డు లింక్ చేయాలని సూచించారు. సమావేశంలో సూచించిన సలహాలు,సూచనలు ఎన్నికల కమిషన్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు బూత్ లెవెల్ ఏజెంట్‌లు నియామకం చేసి జాబితా సమర్పించాలని ఆమె కోరారు. సమావేశంలో అర్‌డిఓ నవీన్, ఎన్నికల డి.టి.జాఫర్ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఎం.డి. ఇద్రిస్, బిజెపి నుండి పి.రాజేందర్ రెడ్డి, వై.ఎస్.అర్.సి. నుండి సామ్యూల పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షారాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

**ఊర్కొండ, మార్చి 20 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేయించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఊర్కొండ గేట్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ దేశంలో ప్రాజెక్టులు నిర్మించిందని, పరిశ్రమలుపెట్టి ఈ దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషించిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదింపచేయడం బీసీ వర్గాలకు భవిష్యత్తులో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా,విద్యాపరంగా ఎంతో న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో సైతం ఇచ్చిన హామీల కట్టుబడి పని చేస్తూ రాష్ట్ర సమాగ్రాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లతోపాటు ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు సైతం అసెంబ్లీలో పెట్టి ఆమోదింప చేయడం ఇది దేశ రాజకీయ చరిత్రలో మరుపురాని ఘట్టమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు,యువజన విభాగం నాయకులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## 26 రోజులు.. ఐదు షిఫ్టులు

మొదటి పేజీ తరువాయి భాగం..

సహాయక చర్యలు చేపడుతున్న బృందాలను నిరంతరం అప్రమత్తంగా ఉంచుతున్నట్లు, ప్రమాదంలో చిక్కుకున్న వారు ఉంటున్నట్లు గుర్తించిన ప్రదేశంలో స్టీలును, మట్టి ని, సహాయక బృందాలుపూర్తిస్థాయిలో తొలగించేందుకు చర్యలు చేపడుతున్నట్లు, పెద్ద పెద్దబండ రాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగి స్తూ లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు తెలియజేశారు. మట్టిని, కన్వేయర్ బెల్ట్, ద్వారా బయటకు పంపే ప్రక్రియ నిరంతరం కొనసాగిస్తున్నట్లు వివరించారు. నీటి ఊటలు, మట్టి ఎక్కువగా ఉండటం వంటిసవాళ్లను అధిగమించేందుకు యంత్రాలు, ప్రత్యేక నిపుణు లను రంగంలోకి దించినట్లు తెలిపారు. సహాయక చర్యలు ప్రతి రోజు 5 షిఫ్టులుగా కొనసాగుతున్నాయని, ఉదయం 7గం.లకు, 11గం.ల కు,మధ్యాహ్నం 3గంటలకు,రాత్రి 7 గం.లకు, 11 గంటల షిఫ్టుల్లో, ప్రత్యేక సహాయక బృందాలు నిరంతరాయంగా పనిచేయిస్తున్నారని వివరించారు. టన్నెల్ లోపల జరిగే సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమ్యూనికేషన్ వ్యవస్థనుఏర్పాటు చేసినట్లు వివరించారు. 26 రోజులుగా ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో రాత్రి పగలు తేడా లేకుండా 5 షిఫ్టులుగా పనిచేస్తూ, ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని, స్టీల్, బండరాళ్లను తొలగిస్తూ సహాయక చర్యలలో పాల్గొంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల సహాయక బృందాలను తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ అజయ్ మిశ్రా, అధికారులనుఅభినందించారు. సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారులు, కల్నల్ సురేష్, కల్నల్ పరీక్షిత్ మెహర, వికాస్ సింగ్ ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారులు డా, హరీష్, జీఎస్ఐ అధికారులు తప్లీయాల్, భట్టాచార్య, శైలేంద్ర, లక్ష్మణ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డిఆర్‌ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, ర్యాట్ హోల్ మైనర్స్, అన్వి రోబోటిక్ , కడావర్ డాగ్ స్క్వాడ్, జేపి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

■ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

**గద్వాల, మార్చి 20 ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ గురువారం తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలు నేటి నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు గాను పరీక్ష కేంద్రాలలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 40 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని 7,717 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా నిర్వహించేందుకు గాను 40 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను, 430 మంది ఇన్విజిలేటర్‌లు,3 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 14 మంది సెంటర్ కస్టోడియన్‌లు, 40 మంది సిట్టింగ్ స్క్వాడ్ లు, 40 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసరాలలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన మార్గాలలో ఆర్టిసి బస్సు సర్వీసులను నడపడం జరుగుతుందని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో కూడా విద్యార్థులు సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబడదని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైనత్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలోపరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. జిల్లాలో మార్చ్ 5వ తేదీ నుండి 20 వ తేదీ వరకు నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు.